క్లుప్తంగా

ఉన్నత చదువుకు రూ.లక్ష సాయం



వనపర్తిటౌన్: జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయుడు కె. చెన్నకేశవులు, సరస్వతి దంపతుల కుమార్తె కె. ఆకాంక్ష బీటెక్ కంప్యూటర్స్ సైన్స్ పూర్తి చేసి ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్తోంది. ఈ మేరకు సోమవారం జై భీమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మోజర్ల కృష్ణ విద్యార్థికి రూ.లక్ష తన స్వగృహంలో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్యల ఆనంద్, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, కోశాధికారి గోవిందు, కార్యదర్శులు రవి, దాసరి కృష్ణ, ప్రచార కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ నియామకానికి దరఖాస్తులు

పెబ్బేరు: మండలంలోని తిప్పాయిపల్లిలో చౌకధర దుకాణం ఏర్పాటు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు తహసీల్దార్ అబ్రహంలింకన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు గ్రామంలో విద్యావంతులైన నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. జనరల్ కేటగిరికి చెందిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని వివరించారు. ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

నేడు పోచమ్మ బోనాలు

అమరచింత: పట్టణంలో పోచమ్మ దేవత బోనాల పండుగను మంగళవారం నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, తాటికొండ రమేష్‌లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:00 గంటలకు అమ్మవారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించి బోనాల ఉత్సవాలను ప్రారంభించనునట్లు పేర్కొన్నారు.

మట్టి అక్రమ తరలింపు



పెబ్బేరు రూరల్: రంగాపురం మండలంలోని నాగరాల గట్టుపై నుంచి ఎర్ర మట్టిని కొందరు అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వ పనుల పేరిట కొందరు వ్యక్తులు పొక్లెయిన్ సహాయంతో టిప్పర్లను నింపుకొని అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ విషయమై ఉన్నత అధికారులు స్పదించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ



పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థినులకు రెండో జత యూనిఫాంను సోమవారం మండల విద్యాధికారి జయరాములు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శేఖర్, పాఠశాల ప్రత్యేకాధికారి పద్మారెడ్డి పాల్గొన్నారు.

వ్యాపారుల డబ్బాలను తొలగించొద్దు

కొత్తకోట: పట్టణ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదుట ఉన్న డబ్బాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సోమవారం మున్సిపల్ సిబ్బంది డబ్బాలను తొలగించేందుకు వచ్చారు. చిరువ్యాపారులు డబ్బాలను తొలగించొద్దంటూ వేడుకున్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమన్న నాయుడు ఆధ్వర్యంలో చిరువ్యాపారులతో కలిసి కమిషనర్ శ్రీనివాసులును కలిసి వినతి పత్రం అందజేశారు. డబ్బాలను తొలగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హోటల్ నాగన్న, శ్రీను, తిరుపతియాదవ్, వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో ఉప సర్పంచ్ మృతి

పెబ్బేరు: మండలంలోని పాత సూగూర్ ఉప సర్పంచ్ మల్లయ్య సాగర్ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మంత్రి నిరంజన్‌రెడ్డి అందించిన రూ.10 వేల నగదును బాధిత కుటుంబానికి సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, నాయకులు కురుమూర్తి సోమవారం అందజేశారు. అనంతరం ఉపసర్పంచ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చిన్నంబావిలో..



ఆత్మకూర్‌లో పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

ఆత్మకూర్: వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, గట్టన్న, నాగేంద్రం, శ్రీనువాసులు, పావని, రాములు, నయ్యూం, మోసీన్, తిమ్మక్క, రాము, శ్రీను, రంగన్న, పరుషురాం, మాసన్న, మల్లేష్, నాగరాజు, నాగన్న తదితరులు ఉన్నారు.

చిన్నంబావి: వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జారీ చేసిన జీఓపై వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో భూపాల్, భోజన్న, వెంకటస్వామి, కుమార్, మహేష్, రాజు, బాలీశ్వరమ్మ, చెన్నమ్మ, కృష్ణయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు సురేష్ మాట్లాడారు. అర్హతలనుగుణంగా రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడం హర్షనీయమన్నారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



బెక్కంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



పాన్‌గల్ మండలం చిక్కేపల్లిలో..

చిన్నంబావి: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని బెక్కంలో గడప గడపకు బీజేపీ, గుండె గుండెకు ఎల్లేని కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగ్గరి శ్రీధర్‌రెడ్డి, భరత్ చంద్ర, చంద్ర, కిరణ్‌కుమార్, గణేష్‌రెడ్డి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఆదరించాలని మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని బొల్లారంలో ఇంటింటికి బీజేపీ గుండె గుండెకు ఎల్లేని అనే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. సోమశిల, సిద్దేశ్వరం బ్రిడ్జితో పాటు, జాతీయ రహదారి సాధించడంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్లేని సుధాకర్‌రావు కీలకపాత్ర పోషించారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎల్లేనిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నారాయణ, మహేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ కోకన్వీనర్ అన్వేష్ అన్నారు. గడప, గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చిక్కేపల్లిలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటేష్‌యాదవ్, పార్టీ నాయకులు శివరాం, శ్రీకాంత్, లక్ష్మణ్, వెంకట్‌సాగర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి

ఆత్మకూర్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాత ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండొద్దన్నారు. దోమకాటు వల్ల టైఫాయిడ్, మలేరియా, డెంగీ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పీర్లచావిడి ఎదుట పారిశుద్ధ్య పనులు

అమరచింత: పట్టణంలోని పెద్దపీర్ల చావిడి ఎదుట సోమవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్ ఖాజాలు పనులను పర్యవేక్షించారు. పెద్దపీర్ల మసీదు ప్రాంగణం చిత్తడిగా ఉండటంతో మొర్రం, సన్నని కంకర వేసి చదును చేశారు. ఉమ్మడి జిల్లాలోనే పీర్లపండుగకు అమరచింత ఎంతో ప్రాఖ్యాతిగాంచిందని మసీద్ కమిటీ సభ్యులు తెలిపారు.



అమరచింతలో పెద్దపీర్ల మసీదు ముందు కంకర వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

అక్రమ అరెస్టులు సరికాదు

పెబ్బేరు: పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూ ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు విజయవర్ధన్‌రెడ్డి, వెంకట్రాములు, అక్కి శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌గౌడ్, వెంకటేష్‌సాగర్, కౌన్సిలర్ పార్వతిగౌడ్, మన్నెం, సాయిగౌడ్, సర్వేష్, జాంగీర్, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



పెబ్బేరులో కేకే కట్‌చేస్తున్న ప్రజాప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం బీఆర్ఎస్, బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తకోటలో మున్సిపల్ చైర్ పర్సన్ పి.సుఖేసిని చిరువ్యాపారులకు గొడుగులను అందజేశారు. పీహెచ్‌సీలో బీఆర్ఎస్‌వీ నాయకులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పెబ్బేరులో మున్సిపల్ చెర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, అమరచింతలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ స్వగృహంలో కేక్ కట్ చేశారు. కొత్తకోటలోని కనిమెట్ట గ్రామ శివారులో కూలీలతో కలిసి ఎంపీపీ గుంత మౌనిక కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు.



అమరచింతలో ..

ఆత్మకూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవియాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, చిన్నంబావి మండలంలోని పెద్దదగడలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఉప సర్పంచ్ చిన్న కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

రోడ్డెక్కిన విద్యార్థులు



పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని రాజపేట శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు కాలేదని సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీంతో విద్యార్థులు రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్ల ఇవ్వకపోవడంతో ఉన్నత విద్యాభ్యాసానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కరించాలని కోరారు.

ఉత్సాహంగా పీర్ల సవారీ

అమరచింత: మొహర్రం పండుగను పురష్కరించుకొని గ్రామాల్లో పీర్ల సవారీ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని చిన్న పీర్ల మసీదులో సోమవారం తానేఅబ్దుల్లా ఆలం సవారీ వేడుకలను కనులపండువగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అబ్బాసలీ. బుధవారం ఖాసీం పీర్లు, గురువారం అలీ అక్బర్, శుక్రవారం ఇమామే ఉస్సేన్ ఆలంల సవారీల ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

కరపత్రం విడుదల

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అలాగే ఈ నెల 29న మహబూబ్‌నగర్ జిల్లా అరుంధతి భవనంలో నిర్వహిస్తున్న ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్వతి, సుమతి, సువర్ణ, పద్మ, మహిళ సంఘం అధ్యక్షులు జ్యోతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జర్నలిస్టులు రమేష్, విజేయుడు, స్వామి, మన్యం, రంజిత్‌కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇళ్లు

ఖిల్లాఘనపురం: మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వానలకు పాత ఇళ్లు కూలాయి. ఆదివారం రాత్రి, సోమవారం మూడు ఇండ్లు కూలిపోయాయి. గ్రామానికి చెందిన క్యామ కూలిన ఇళ్లను సర్పంచ్ వెంకటరమణ సోమవారం పరిశీలించారు. పలు గ్రామాల్లో గత మూడు రోజుల్లో మూడ ఇళ్లు కూలాయని తహసీల్దార్ పరమేశ్వర్ తెలిపారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

పెబ్బేరు రూరల్: స్వీపర్ల హక్కుల కోసం సాధనకు ఏఐవైఎఫ్ అండగా ఉంటుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో స్వీపర్ల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, ఖాజపాషా, నాయకులు భాలస్వామి, కురుమన్న, గీత, రషీద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కప్‌లో బంగారు పతకం

కొత్తకోట రూరల్: ఇటీవల జరిగిన ఆసియా పసిఫిక్ మాస్టర్ గేమ్స్ 2023లో షాట్‌పుట్‌లో వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గోపాల్ నాయక్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం మంత్రి నిరంజన్‌రెడ్డి కానిస్టేబుల్ గోపాల్‌నాయక్‌ను అభినందిచాడు

పీఎస్‌ను సందర్శించిన సీఐ

గోపాల్‌పేట: స్థానిక పీఎస్‌ను వనపర్తి సీఐ మహేశ్వర్‌రావు సోమవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆయనతో పాటు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

ఖిల్లాఘనపురం: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, సర్పంచ్ వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వనపర్తి రోడ్డు గ్యాస్ గోదాం వెనుక పోచమ్మ దేవాలయ నిర్మాణానికి వారు భూమి పూజ చేసిన మాట్లాడారు. దాతల సహకారంతో దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. దేవాలయ నిర్మాణానికి 50 శాతం వరకు ఖర్చు అయ్యే డబ్బులను గ్రామానికి చెందిన ఎస్ఎల్ మురళీకృష్ణ ముందుకు రావడం సంతోషకరమన్నారు. మిగతా 50 శాతం డబ్బుల కోసం బస్టాండు ప్రాంతంలోని వారు, దాతల సహకారంతో దేవాలయాన్ని పూర్తి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య, రవీందర్, శ్రీనువాస రెడ్డి, రాజు, బాల్‌లింగం, నారన్‌రెడ్డి, శాంతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ

పంచాయతీ కార్మికుల భిక్షాటన



వనపర్తిలో సంఘీభావం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



పాన్‌గల్‌లో భిక్షాటన చేస్తున్న కార్మికులు

పెబ్బేరు రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. వనపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మద్దిలేటి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, హనుమంతునాయక్, శ్రీను, సాయన్న, పెంటయ్య, నర్సమ్మ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దేవేందర్, శివరాజు, నాగన్న, సుబ్బయ్య, సుగ్రీవుడు, బాలస్వామి, కుర్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

మదనపురం: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భిక్షాటన చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, రాజు, అంజి, పరశురాము, నాగన్న, శ్రీనివాసులు, తిరుపతయ్య, మధు, దస్తగిరి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణాచారి మద్దు తెలిపారు. వెంకటమ్మ, కృష్ణయ్య, నారామ్మ తదితరులు పాల్గొన్నారు.

జాషువాకు ఘన నివాళి

వనపర్తిటౌన్: సమాజ శ్రేయస్సే లక్ష్యంగా రచనలు చేసిన కవి గుర్రం జాషువా అని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గుర్రం జాషువా 52వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజారామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, కవి, విశ్వనరుడుగా ఎదిగి పద్మభూషణ్, కేంద్ర సాహిత్య అవార్డు అవార్డును జాషువా కైవసం చేసుకున్నాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహా శర్మ, ఈశ్వర్, తెలంగాణ వాల్మీకి సేవా సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, నాయకులు రవిచారి, యాదగిరిచారి, పరమేశ్వరచారి, మురళీధర్‌చారి, మాధవచారి, నాగరాజుచారి, సత్యం చారి, రాజుచారి, డి. కురుమయ్య, రాబర్ట్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కవులు, నాయకులు

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలని ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

అమరచింత: మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ అఖిల్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంపై ఆగ్రమం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని వాపోయారు. చిన్నారులకు ప్రమాదవ శాత్తు ఏదైన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి తొలగించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

క్షయ నివారణపై అవగాహన

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిక్షయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం క్షయ వ్యాధి నివారణ, తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడితే రోగం నయమవుతుందన్నారు. జ్వరం, దగ్గు, ఆయాసం, దగ్గితే రక్తం పడటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్న వారు ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్‌ను సంప్రదించి తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా మందులు, పౌష్టికాహారం, చెడు అలవాట్లకు దూరంగా ఉంటే త్వరగా కోలుకుంటారన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు శ్రీకాంత్, మైథిలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీపనగండ్ల: టీబీ వ్యాధిగ్రస్తులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం వల్ల త్వరగా కోలుకుంటారని డాక్టర్ హేమవర్ధన్ అన్నారు. సోమవారం బొల్లారంలో నిక్శ్యాం దివాస్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది టీబీ రోగుల ఇండ్లను సందర్శించి ప్రభుత్వం నుంచి అందుతున్న మాత్రలను క్రమం తప్పకుండా వాడాలని కోరారు. పలువురు ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా పూర్తి చేయాలి

ఆత్మకూర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తహసీల్దార్ సింధూజ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ చాణక్య, ఆర్ఐలు జయమ్మ, నర్సింహులు, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, బీఎల్‌ఓలు ఉన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో సోమవారం ఓటరు జాబితాపై బీఎల్‌ఓ, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ అబ్రహంలింకన్, జీహెచ్‌ఎం మధుకర్, డీటీలు నాగరాజు, శివకుమార్, పాల్గొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి యువకుల నిరసన

గోపాల్‌పేట: వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని తల్పునూరులో రోడ్డుపై యువకులు వరినాటు వేసి నిరసన తెలిపారు. మట్టిరోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని ఎవరూ పట్టించుకోవడం లేదని చైతన్య యువజన సంఘం నాయకులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు బాగుచేయాలని వారు డిమాండ్ చేశారు.

కళారంగాన్ని కాపాడుకుందాం

పెబ్బేరు: కళారంగాన్ని, కళాకారులను కాపాడుకుందామని జెడ్పీటీసీ పద్మ, ఎంపీపీ ఆవుల శైలజ అన్నారు. పట్టణ కేంద్రంలో సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సరస్వతి కళా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కళాకారుల నాటక ప్రదర్శనలు రెండోరోజు సోమవారం కొనసాగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకునేందుకు నాటకాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పౌరణిక, జానపద నాటక ఏకాంకిక, చింతమణి, వీరబ్రహ్మ నాటక ప్రదర్శన విజేతలకు నగదు పారితోషికంతో పాటు, షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సరస్వతి కళా సమితి అధ్యక్షుడు సర్వరెడ్డి, గౌరవ అధ్యక్షుడు గొని బుచ్చారెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, సీతార వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు రిమాండ్

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లిలో ఇటీవల రైతు బాబుకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లను దుండగులు చోరీ చేశారు. నాలుగు రోజుల కిందట బాధితుడి రేవల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా నర్సాయపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, మల్లయ్య నిందితులుగా గుర్తించారు. వారిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.